# అపుడు కదా..!

టి. శ్రీవల్లీ రాధిక



**కవిత:** అపుడు కదా..!

**రచన:** టి. శ్రీవల్లీ రాధిక

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: మార్చి 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=2011

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# అపుడు కదా..!

అనుక్షణం నీడలా

ఆమె ఎందుకు నడిచిందో తెలియాలంటే

అతనివెనుక మనమూ

నాలుగడుగులు వేసి వుండాలి

అరణ్యవాసంలోనూ

ఆమె సంబరమమేమిటో తెలియాలంటే

అరక్షణమైనా అతని సన్నిధిలో

మనం నిలిచి వుండాలి

అశోకవనంలో

ఆమెను కాచిన బలమేమిటో తెలియాలంటే

అలవోకగానైనా అతని రూపాన్ని

మనం చూసి వుండాలి

అగ్నిమధ్యంలో

ఆమెకు అందిన చలువేమిటో తెలియాలంటే

అసలెపుడైనా అతని ప్రేమజడిలో

మనం తడిసి వుండాలి

For Latest Telugu Books - Visit now:
Kinige.com